అడల్ట్స్ ఓన్లీ కథ

# విలాసిని

కోలపల్లి ఈశ్వర్

ఫక్కు-మని నవ్వింది విలాసిని. మొగలిపూల వాసన గుప్పుమంది అతని గుండెల్లో. కళ్లలో నీళ్లు తిరిగేలా నవ్వింది.

ముఖం మీద పన్నీరు చిలకరించినట్టు ఉక్కి-రిబిక్కి-రి అయ్యాడు అతను.

ఆమె ఇంకా నవ్వుతూనే ఉంది. పొట్ట చెక్క-లయ్యేలా... గుండెలు పగిలిపోయేలా...

ఆమె కదలి కదలి నవ్వుతుంటే.. విపరీతంగా చలించిపోతున్న ఆమె తనూలత వైపు వె(రిగా చూస్తున్నాడతను.

ఆమె చెప్పున ఆపేసింది నవ్వు.. తన వంకే తమకంగా చూస్తున్న అతన్ని నిర్లక్ష్యంగా చూస్తూ అన్నది.

''నీ నంబర్ నూట పదకొండు.. (తిబుల్ వన్..''

''అంటే?''

''అంటే.. నీలాగే నన్ను (పేమిస్తున్నామని నూటపదిమంది చెప్పారిప్పటికి.. నువ్వు నూట పదకొండోవాడివి''

అతను దెబ్బతిన్నట్టు చూశాడు. ''నన్ను అందరిలాంటి వాడ్ని అనుకుంటున్నావా విలాసినీ?''

''ఇంకోలా అనుకోవడం నాకు అలవాటు లేదు''

''నువ్ నన్ను నమ్మటం లేదు'' నిరాశగా చూశాడు.

''ఏమిటి నమ్మాలి నీలో?''

''నా మనసును''

''నీ మనసునా? ఒక వేశ్య నడుం మడతల్లోనో.. మెడ వంపులోనో.. ఇరుక్కు-పోయి కామదాహంతో తపించిపోయే నీ మనసునా నేన్నమ్మాలి?''

''వేశ్య-నంటూ ఎందుకు నిన్ను నువ్వలా కించపరుకుంటావ్?''


''కించపరుచుకోవడమా? నెవ్వర్.. నేనంటే నాకెప్పుడూ అమితమైన గౌరవం.. నాలో ఉన్నది ఇస్తున్నాను.. నాక్కా-వలసింది తీసుకుంటున్నాను. అంతకుమించి ఏ తప్పూ చేయడం లేదన్న నమ్మకం నాకుంది. నా మాటల్లో చెప్పాలంటే నువ్వే నన్ను.. సారీ నిన్ను నువ్వే కించ పరుచుకుంటున్నావ్''

భృకుటి ముడిచి అర్థం కానట్టు చూశాడతను.

''అదెలాగో నేనే చెప్పాలా? అయితే విను.. వేశ్యను (పేమిస్తున్నానంటూ నటిస్తున్నావ్. నీలో తప్పు చేస్తున్నానన్న న్యూనతా భావం ఉండబట్టే అది కప్పిపుచ్చుకోవడానికీ, నా దృష్టిలో ఉన్నతుడి: కావటానికీ (పేమలాంటి పెద్ద పెద్ద మాటల్ని ఉ: యోగిస్తున్నావ్''

''విలాసినీ'' అతను వినలేనట్టుగా అరిచాడు.

''నీకసలు హృదయం లేదు''



ఆంధ్రభూమి దిన పత్రిక ఉగాది కథలపోటీలో ఎంపికైన రచన

''లేదు.. బ్లౌజ్ లోపల ఉక్కపోతకు తట్టుకోలేక అదెప్పుడో వెళ్ళిపోయింది''

''నిజంగా..నిజంగా నిన్ను ప్రేమిస్తున్నా విలాసినీ''

''చెప్పాగా..నీ నంబర్ నూట పదకొండని''

అతనికింకే మాట్లాడలేనట్టు మౌనంగా తలదించుకుని ఉండిపోయాడు. విలాసినికి కాస్త జాలేసింది. అతనికి దగ్గరగా జరిగి, అతని క్రాపు చెరిపేస్తూ అన్నది.

''సరే..ప్రేమించు''

ఆమె చేతిని విసిరికొట్టాడతను..విసురుగా తలెత్తి ఆమె వంక చూశాడు.

ఆశ్చర్యం..అతని కళ్లలో నీళ్లు.

తన దగ్గరికొచ్చే ఏ 'విటుని' కళ్లలో కనబడని పదార్థమది. కేవలం కామదాహాన్ని మాత్రమే నింపుకుని తన్ను చూసే ఆ కళ్ళు వేరు. కన్నీళ్లు నింపుకుని తన గుండెన్ని తడిమే ఈ కళ్లు వేరు.

అందుకే ఆమెలో మొదలైంది ఒక చిన్న కదలిక.

ఆ కదలిక అతని ముఖాన్ని ఆమె హృదయానికి హత్తుకునేలా చేసింది.

''రాజూ!'' ఆర్ద్రంగా పిలిచింది.

అతను పలకలేదు. విలాసిని కూడా అతన్ని డిస్టర్బ్ చెయ్యకుండా అలాగే తన గుండెలకదుముకుని ఉండిపోయింది. చాలాసేపటి తరువాత అతనామె నుండి విడివడి దూరంగా జరిగాడు.

''తగ్గిందా ప్రేమావేశం?'' నవ్వింది విలాసిని.

''ఆవేశం తగ్గింది ప్రేమమాత్రం అలాగే ఉంది''

''నేనొకటి చెప్పనా? నువ్ నా దగ్గరికొచ్చేదెందుకు? సెక్స్ వాంఛ తీర్చుకోవడానికి..కాకపోతే రెగ్యులర్ కస్టమర్ అయ్యావ్. ప్రతిరోజూ రావడం వల్ల కాస్త దగ్గరితనం పెరిగింది. నన్ను చూడకుండా నాతో మాట్లాడకుండా ఉండలేకపోతున్నావ్..దాన్ని నువ్వు ప్రేమనుకుంటే నేనేం చెయ్యలేను. అయినా నాకు తెలీకడుగుతాను. ప్రేమేమిటీ నా బొంద..సెక్స్‌ని డైరెక్ట్‌గా అడగలేక దానికి ప్రేమ అనే పేరు పెట్టారు గానీ, దాదాపూ రెండూ ఒకటే..ప్రేమా, పెళ్లీ, కాపురం...ఇవన్నీ దానికోసమే..అందుకోసమేగా''

''మరీ చీప్‌గా ఆలోచిస్తున్నావ్'' రాజుకి ఆమె ధోరణి బొత్తిగా నచ్చలేదు.

''నిజం కదా..నిష్ఠూరంగా ఉంటుంది. సెక్స్ సుఖం పొందకుండా కలిసి కాపురం చేసే ఒక్క జంటను చూపించు..సంసారానికి పనికిరాని ఇంపొటెంట్‌ని ప్రేమించిన వాళ్లను ఒక్కళ్లను..ఒక్కళ్లంటే..ఒక్కళ్లను చూపించు..ఇద్దరి మధ్య ఆకర్షణకీ..ప్రేమకీ ఆలంబన సెక్స్..వితవుట్ సెక్స్.. లవ్ కెనాట్ ఎగ్జిస్ట్ ఫర్ ఎ లాంగ్ టైమ్..''

రాజు ఏదో అనబోతుంటే ఆమె వారించింది.

''ఆగు నేనీకో నిజం చెబుతాను. అది విన్నా కూడా నీ అభిప్రాయం మారదేమో చూద్దాం...నేను బాగా చదువుకున్నాను. మాది మధ్య తరగతి కన్నా ఓ మెట్టు తక్కువ కుటుంబం. మా నాన్నకు కనీసం గవర్నమెంట్ గుమాస్తాగిరి కూడా లేదు. బట్టల కొట్టులో గుమాస్తా..అటువంటి వ్యక్తి కూతుర్ని నేను...నన్ను ఓ లక్షాధికారి కాణీ కట్నం లేకుండా కోరి చేసుకున్నాడు. ఎందుకు? ఎందుకు చేసుకున్నాడో తెలుసా? నా అనుపమానమైన అందం చూసి మాత్రం కాదు. అతనో నపుంసకుడు. సంఘంలో పరువూ, ప్రతిష్ఠ నిలవాలంటే అతనికో పెళ్లాం కావాలి. నాకీ విషయం శోభనం రాత్రి తెలిసింది. కొన్నాళ్ళు ఆ నిజాన్ని గుండెల్లో దాచుకుని కుమిలిపోయాను. కానీ, ఈ శరీరం పెట్టే బాధ భరించలేక మా కారు డ్రైవర్‌తో అక్రమ సంబంధం ఏర్పరచుకున్నాను. అది నా భర్తకు తెలిసినా నన్నేమీ అనలేదు. కొన్నాళ్ల తర్వాత డ్రైవర్‌కి పెళ్లయింది. విషయం తెలుసుకున్న భార్య అతన్ని ఉద్యోగంలోంచి మాన్పించేసింది. అతను కూడా ఎందుకో సైకలాజికల్‌గా నాకు దూరమయ్యాడు. మావారి ఫ్రెండ్స్‌లో మరో వ్యక్తితో పరిచయమైంది. అతనితోపాటూ లేచిపోయాను. వాడు నన్ను కొంతకాలం వాడుకుని ఈ కొంపలో అమ్మేశాడు. ముందు బాధపడ్డా. తరువాత ఈ జీవితానికి అలవాటు పడ్డా! లక్షల ఆస్తి వున్నా..నా భర్తంటే నాకసహ్యం. కారణం..అతను నాకే సుఖాన్నీ ఇవ్వలేదు. మిగతా విషయాల్లో నాకేలోటూ రానివ్వలేదు. ఒక్కసారి షాపింగ్‌కి వెళితే వేల రూపాయలు ఖర్చు చేసేదాన్ని. నన్ను పల్లెత్తు మాట అనేవాడు కాదు. నేనెవరితో తిరిగినా నన్ను పట్టించుకునేవాడు కాదు. కాకపోతే సీక్రెట్‌గా మెయిన్‌టెయిన్ చెయ్యమని ప్రాధేయపడేవాడు. మరి అతను నాతో అంత మంచిగా ఉన్నా నాకేనాడూ అతనంటే ఈషణ్మాత్రం కూడా ప్రేమ కలగలేదు. ఎందుకంటే నాకతన్తో ఆ అనుభవం లేదు కాబట్టి..ఉండుంటే..నేనతన్ని మనస్ఫూర్తిగా ప్రేమించేదాన్ని. అతనితోనే ఉండిపోయేదాన్ని. ఇప్పుడు చెప్పు..సెక్స్ గొప్పదా? ప్రేమ గొప్పదా? అసలు సెక్స్‌లేని చోట ప్రేమ ఉంటుందా?''

ఆమె ఆగి రాజు కళ్లలోకి లోతుగా

## హిట్టు కొట్టిన త్రిష

**తెలుగులో ఈ ఏడాది ఆరంభంలోనే 'కృష్ణ'తో హిట్టుకొట్టి సక్సెస్ రూట్లోకి వచ్చిన త్రిష- ఇప్పుడు తమిళనాట కూడా కొంత గ్యాప్ తర్వాత హిట్ కొట్టి సంతోషపడుతోంది. తన తాజా తమిళ చిత్రం 'కురువి' కెరీర్‌కి ఎంతో మంచి చేస్తున్న చిత్రం. దీని రిపోర్ట్స్ తనకెంతో ఆనందాన్నిస్తున్నాయని తెగ సంబర పడిపోతోంది త్రిష. అంటే 2008 త్రిషకి కలిసొచ్చిన సంవత్సరంగా చెప్పుకోవాల్సిందే మరి!**



చూసింది.

''ఏమో మరి..నాకూ తెలీదు..అల్లరి చిల్లరిగా తిరిగేవాణ్ని. నీలాంటి ఎంతోమందిని చూశాను. కానీ ఎవరిమీదా కలగని ఏదో భావం నీమీద కలిగింది. అది ప్రేమే అని నా ఉద్దేశ్యం''

''అందరికన్నా ఎక్కువగా నేన్నిన్ను మురిపించి ఉంటాను. అందుకే నీకు నామీద ప్రేమ కలిగింది. నీ భార్య ఉన్నన్నాళ్లూ నీకా సుఖం దొరికింది. అప్పుడు ఆమెనే ప్రేమించావ్..ఇప్పుడామె చనిపోయింది కాబట్టి...ఆ సుఖం నేనిస్తున్నాను కాబట్టీ నన్ను ప్రేమిస్తున్నావ్'' ఆమె తేల్చి చెప్పింది.

''ప్చ్...అలా కాదు విలాసినీ! నా ప్రేమ అలాంటిది కాదేమో అనిపిస్తోంది. ఎందుకంటే..నీ కళ్లలోకే చూస్తూ యుగాలు గడపాలనిపిస్తోంది. నువ్వు నా మనిషివి కాదు అని అనుకుంటే గుండె పట్టేసినట్టవుతుంది''

''బాబోయ్..ఆపు..నీ టైమ్ అయిపోయింది..బయట మెహతాగారు వెయిట్ చేస్తున్నారు. మిగతా భాగం రేపు వింటాను''

రాజు ఆమెను వదల్లేనట్టు చూస్తూ మౌనంగా కదిలాడు. వెళుతున్న అతన్నే చూస్తూ అనుకుంది విలాసిని...'ప్రేమ పేరుతో ఆడదాన్ని పర్మనెంట్‌గా ఎక్స్‌ప్లాయిట్ చేసే మగాళ్లు చాలామంది తెలుసు నాకు..డోంట్ బి సిల్లీ!'

ooo

తాంబూల చర్వణంతో పండిన ఎర్రని పెదవుల్ని సాగదీసి నవ్వింది జమునాబాయ్. ''ఏం బాబూ? వారం బట్టీ అంతులేవ్? ఏమైపోయావ్?''

''సొంత ఊర్లో కొంచెం పనుండి వెళ్లాను..విలాసిని ఖాళీగా ఉందా?''

ఒళ్లోని వెండి పాన్‌దాన్ తీసి పక్కనే సోఫాలో పెట్టి చెప్పింది. ముఖమంతా నవ్వు పులుముకుని..''ఇంకెక్కడి విలాసిని..ఓ సేట్ దాన్ని కొనుక్కెళ్ళిపోయాడు..ఎప్పటికీ తనే ఉంచుకునేట్టు. మూడు లక్షల రూపాయలకి చెక్కిచ్చాడు బాబూ నాకు''

రాజు గొంతుకలో అడ్డుపడ్డట్టయింది.

''విలాసిని నాకేమైనా చెప్పమందాండీ?'' మాటలు కూడదీసుకుని అడిగాడు రాజు.

''అబ్బే..నాతో నీ ఊసే ఎత్తలేదు బాబూ! ఏం బాబూ ఇంకెవరైనా కావాలా? దాన్ని మించిన వాళ్లు ఉన్నారు నా దగ్గర..కైక అని ఒక పిల్ల వచ్చింది కొత్తగా...దాన్నయితే నువ్ వదిలిపెట్టవసలు'' అలా ఆమె అంటూనే స్వరం పెంచి పిలిచింది.

''చేమంతీ..ఆ కైకని ఇలా పంపించు''

రాజు కంగారుగా చెప్పాడు..''అబ్బెబ్బే..ఎవరూ వద్దండీ''

''అదేంటయ్యా..సుఖపడేదానికి ఎవరైతే ఏం? కైక కాపోతే గులాబీ..అదీ నచ్చకపోతే..బెంగాలీ పిల్ల రేష్మి ఉంది..పిలవనా?''

''వద్దు..ఎవరూ వద్దు..'' రాజు నెర్వస్‌గా అరిచాడు.

చిత్రంగా చూసింది జమునాబాయ్..''అదేం బాబూ ఇదివరకు ఎవరైనా సరే అనేవాడివి''

''అది ఆమెతో పరిచయం కాకముందు ఇప్పుడు కాదు..నాకు నాకు విలాసినే కావాలి''

కిసుక్కున నవ్వింది జమునా బాయ్ పిలుపుతో అక్కడికొచ్చిన చేమంతి.

అతను ఉడుక్కున్నట్టు చూశాడామెను. జమునాబాయ్ చేమంతిని లోపలికెళ్లమన్నట్టు సైగ చేసింది. ఆమె వెళ్లిపోయాక అడిగింది. అతన్ని సాలోచనగా చూస్తూ..''అయితే ఇప్పుడేమంటావ్?''

ఏమంటాడు? ఏమీ అనలేక తన అరచేతుల వంకే నిర్నిమేషంగా చూస్తూ ఉండిపోయాడు.

ఇలాంటి వాళ్లని ఎలా ట్రీట్ చెయ్యాలో బాగా తెలుసు జమునా బాయ్‌కి. అందుకే నిశ్శబ్దంగా లోపలికెళ్లి చేమంతిని దగ్గరికి పిలిచి చెప్పింది. ''అతన్ని నీ గదిలోకి పిలుచుకెళ్లు. ఓ పట్టాన ఒప్పుకోడేమో..ఎలా వల్లో వేస్తావో..ఏమో''

చేమంతి ముసిముసిగా నవ్వుకుని హాల్లోకి వచ్చింది. రాజుకు అతి సమీపంగా నిలబడి అతని తలమీద చెయ్యి వేసి మెత్తగా నిమిరింది.

ఆమె శరీరం నుండి వెలువడే వింత పరిమళానికి వివశితుడై చటుక్కున తలెత్తి చూశాడు ''విలాసినీ'' అనబోయి తమాయించుకున్నాడు.

పెదవుల కదలికని బట్టి చేమంతి గ్రహించింది. అతను ఎవర్ని పిలవబోయాడో.

''విలాసినీ, గులాబీ, కైక, రేష్మి, వకుళ, నేనూ..ఇక్కడందరం వాడేదీ ఒకే కంపెనీ సెంట్'' చెప్పిందామె మనోహరంగా నవ్వుతూ.

చటుక్కున పక్కనే కూర్చుని అతని చేతిని తన చేతుల్లోకి తీసుకుని గట్టిగా పట్టుకుంది.

''విలాసినికన్నా..చిన్నదాన్ని..ఆమెకన్నా నాకే వంపుసొంపులెక్కువని అందరూ అంటారు. కష్టమర్స్ కూడా ఆమెకన్నా నాకే ఎక్కువ''

అతను ఆమె చేతుల్లో నుండి తన చేతిని లాక్కున్నట్టుగా తీసుకున్నాడు.

''అవునూ! విలాసిని ఇక్కడకు రాకముందు నువ్ నాతో ఓసారి గడిపినట్టు గుర్తు..అప్పుడు నువ్ నాకిక్కడ మొదటి ముద్దిచ్చావ్. నిజమేనా?''

రాజు చుబుకాన్ని బలవంతంగా పైకెత్తింది. అప్పటికే చేమంతి పైట పూర్తిగా జారిపోయి ఉంది. కింది పెదవిని మునిపంటితో నొక్కుతూ ప్రొవోకింగ్‌గా నవ్వింది.

అతడు అసహనంగా లేచి నిలబడ్డాడు. లోపల్నుండి ఇదంతా గమనిస్తున్న జమునాబాయ్ హడావుడిగా వచ్చింది. చేమంతి చిన్నబుచ్చుకున్న ముఖంతో దూరంగా జరిగింది - పైట సర్దుకుంది.

రాజు విసురుగా పైకి లేచి వెళ్లబోయి మళ్లీ వెనక్కు తిరిగి వచ్చాడు. జమునా బాయ్ కళ్లలోకి ఒకసారి చూసి, తలదిం



## నమితకి తెలిసొచ్చింది

**బొద్దుగా వుండే హీరోయిన్లని తమిళ ప్రేక్షకులు ఎక్కువగా ఇష్టపడతారు అనే 'వీక్ పాయింట్'ని 'బొద్దుగుమ్మ' నమిత బాగానే క్యాష్ చేసుకుంటోంది. కానీ మరీ ఇలాంటి భారీ పర్సనాలిటీ భామ బికినీలో కనిపిస్తే ఏమైనా బావుంటుందా అని? రాబోయే ఓ తమిళ సినిమాలో బికినీలో దర్శనమివ్వబోతున్న నమిత తీరుకి విస్తుబోయిన కొంతమంది ఆమె దగ్గరే అబ్బే మరీ అసహ్యంగా వుందీ గెటప్పు అనేసరికి... ఇక లాభం లేదు పర్సనాలిటీని ఎలాగైనా తగ్గించుకోవాలని నిర్ణయించుకుని రోజూ మూడునాలుగు గంటలపాటు 'సల్సా' డాన్స్ చేస్తూ కరిగే ప్రయత్నం చేస్తోందిట.**

చుకుని చెప్పాడు.

''రోజూ నేనిక్కడికి వస్తాను. కానీ నాకెవరూ అక్కర్లేదు. నేను..నేను.. విలాసిని గదిలో ఓ గంట సేపు గడుపుతాను. రేటు మామూలుగానే ఇచ్చేస్తాను''

''అంతకంటేనా..గంట కాకపోతే రెండు గంటలుండు బాబూ''

జమునాబాయ్ ఆనందంగా చెప్పింది.

''ఇప్పుడు వెళ్లొచ్చా?'' విలాసిని తనకు ఇన్నాళ్లుగా స్వర్గపు అంచుల్ని చవి చూపించిన ఆ గదికేసి చూస్తూ అడిగాడు రాజు.

''లక్షణంగా వెళ్లు'' జమునాబాయ్ స్వయంగా వెళ్లి గది తలుపు తెరిచింది.

రాజు లోపలికెళ్లి తలుపులు మూసుకున్నాడు.

చేమంతి, జమునాబాయ్ ఒకరి ముఖాలొకరు చూసుకుని గుంభనంగా నవ్వుకున్నారు.

ooo

''నావల్ల ఎంతో లాభం పొందావ్..ఒక్క పది వేలు సహాయం చెయ్యలేవా?'' విలాసిని తీవ్రంగా అడిగాననుకుంది గాని...ఆమె స్వరంలో అర్థింపే ధ్వనించింది.

అవసరం అలాంటిది మరి!

''చెయ్యాల్సిన అవసరం నాకేం కనబడ్డం లేదు. నువ్వా సేట్‌తో వెళ్లిపోయి పది సంవత్సరాలు దాటాయ్! ఈరోజు నువ్వు నా గుమ్మం ముందుకొచ్చి డబ్బుకోసం నన్ను దేబిరించడం నాకేం నచ్చలేదు. ఏం వాడి దగ్గర ఆమాత్రం సంపాదించుకోలేకపోయావా?''

విలాసిని కళ్లలో గిర్రున నీళ్లు తిరిగాయ్..తీవ్రమైన యుటిరస్ కేన్సర్‌తో బాధపడుతోందామె.

''నా సంపాదన నువ్వే తీసుకున్నావ్గా..నీకు మూడు లక్షల రూపాయలకు చెక్కిచ్చాట్ట కదా సేట్..పైన ఇక్కడున్నన్ని రోజులూ వేలకు వేలు సంపాదించి ఇచ్చాను''

''చాల్చాలు..ఎక్కువ మాట్లాడకు..వెళ్లు..నాదేం ధర్మసత్రం కాదు. రోగంతో తీసుకునేవాళ్లకు ఆశ్రయం ఇవ్వడానికి''

జమునాబాయ్ చీదరించుకున్నట్టుగా అక్కడి నుంచి లేచి నిలబడింది.

''పోనీ...ఒక్క ఐదు వేలు ఇవ్వమ్మా''

''నీకో మొగుడుండేవాడు కదా..వెళ్లి, వాడ్ని అడగరాదూ..ఇస్తాడేమో''

''నా మొగుడికి నేనిమిచ్చాను? అడిగి తెచ్చుకోవడానికి..నా సర్వస్వం నీకేగా సమర్పించాను'' రోషంగా అంది విలాసిని.

జమునాబాయ్ కళ్లల్లో ఎర్రజీరలు కదిలినయ్..''ఒరేయ్..కోటీ..దీన్ని మెడబట్టి బయటికి గెంటెయ్‌రా''

విలాసిని చటుక్కున లేచి నిలబడింది.

''అక్కర్లేదు..నేనే వెళతాను''

ఆమె మౌనంగా వెనుదిరిగి ఆ ఇంటి గుమ్మం దాటింది. గేటు బోల్ట్ తీస్తుంటే..కాంపౌండ్ వాల్ పక్కనే ఉన్న అశోకవృక్షం కింద నిలబడ్డ చేమంతి చెయ్యి ఊపి తనని పిలవడం కనిపించింది.

గబగబ అటు వెళ్లింది.

''విలాసినీ..నువ్వు..నువ్వేనా..ఏమిటీ అవతారం?''

చేమంతి విలిసిని ఒళ్లంతా తడిమింది.

విలాసిని పేలవంగా నవ్వింది...''ఒకరా..ఇద్దరా..వందల మంది కింద నలిగిన శరీరమిది..దీని అవతారం ఇలా కాక మరోలా ఎలా వుంటుంది. చేమంతీ! ఇది సహజమే''

''రేపు నేనైనా ఇంతేగా'' అప్రయత్నంగా అంది చేమంతి. నవ్వడానికి ప్రయత్నిస్తూ.

''అలా ఎందుకనుకుంటావ్? నేనెవరికో ఎప్పుడో తీరని ద్రోహం చేసుంటాను. అందుకే ఇలా..'' దిగులుగా అని మళ్లీ అంతలోనే నవ్వుతూ చెప్పింది. ''నా మొగుడికి నేను చేసింది మాత్రం ద్రోహం కాదులే..వాడు ఇంపొటెంట్ కాకుంటే నాకసలీగతి పట్టి ఉండేది కాదు..''

''నువ్వు ఎవరికి ద్రోహం చేశావో నాకు తెలుసు'' అంది చేమంతి.

విచిత్రంగా చూసింది విలాసిని..''నీకు తెలుసా? ఎవరో?''

''రాజు...రాజు గుర్తున్నాడా నీకు...అతనికి...''

''రాజు..'' నొసలు ముడిచి తనలో తను అనుకుంటూ కష్టపడి జ్ఞాపకం చేసుకుంది.

''ఓ..అతనా..నా ప్రేమ పిశాచి..'' ప్రయత్నంగా నవ్వేసింది విలాసిని.

''విలాసినీ..'' బాధగా అంది చేమంతి ''అతన్నలా అనకు..తరువాత బాధపడతావ్..''

''ఏం..అంత ఇదవుతున్నావ్..ప్రస్తుతం అతను నిన్ను ప్రేమిస్తున్నాడా?''

''అప్పుడూ..ఇప్పుడూ..ఎప్పుడూ అతను ప్రేమించేది ఒక్కర్నే..అది నువ్వు''

''నేనతన్ని నన్నతనూ చూసి పది సంవత్సరాలయింది. మా మధ్యన ప్రేమేమిటి? అసలా ప్రేమ అనే మాట నా దగ్గర ఎత్తకు..ఎలర్జీ నాకు. ఇప్పుడీ సేట్ చూడు..ఇన్నేళ్లూ అతని కామదాహం తీర్చాను..ఇప్పుడందుకు పనికిరానని తెలిసి వదిలేశాడు. రోడ్లు పట్టుకు తిరుగుతున్నాను. ఎక్కడుందే ప్రేమ? ఉండేదంతా సెక్సే''

## మహేష్ అభిమాని

**మీ అభిమాన హీరో ఎవరు? అని ఎవరైనా యువ హీరోయిన్లని అడిగితే చాలావరకు మహేష్ బాబు అనే జవాబిస్తున్నారు. ఇటు ప్రేక్షకుల్లోనే కాకుండా కుర్ర హీరోయిన్లలో కూడా మహేష్‌కి ఇలాంటి క్రేజ్ ఏర్పడింది. తాజాగా మహేష్‌కి ఫ్యాన్ అయిన హీరోయిన్ హన్సిక! మహేష్ బాబుతో నటించే చాన్స్ ఎప్పుడొస్తుందా అని ఆశగా ఎదురు చూస్తోందిట హన్సిక. ఆ పాత్ర ఎంత చిన్నదైనా మహేష్ సరసన అయితే నటించడానికి రెడీనే అంటోంది. మరి హన్సిక కోరిక తీరేదెప్పుడో?**



''పారబడుతున్నావ్ విలాసినీ..నేను నీలా ముందు రాజుని తేలిగ్గా తీసుకున్నా..తరువాత గానీ తెలీలేదు..అతనేమిటో..''

''ఏమిటో!'' ఎగతాళిగా అంది విలాసిని..ఆమెననుసరించి వెక్కిరిస్తూ.

''అతనేమిటో తెలియాలంటే..నీ గదిలోకెళ్లి చూడు ఒక్కసారి''

''నా గదా!'' ఒక్కక్షణం ఆశ్చర్యపోయి మళ్లీ అంది.

''ఓహో! అలనాడు జమునాబాయ్ నాకు కేటాయించిన గదా! ఏం ఆ గదిని ఇంకా నా గదంటున్నావ్..దాన్నెవరికీ అలాట్ చెయ్యలేదా?''

''చెయ్యనివ్వలేదు రాజు''

విలాసిని భృకుటి ముడివడింది.

''ముందు..రోజూ వచ్చి ఓ గంట గడిపి వెళ్ళేవాడు. తరువాత రెండు గంటలు..మూడు గంటలు..అలా కాలాన్ని పెంచుకుంటూ ఇప్పుడ తను ఆ గదిలోనే ఇరవై నాల్గుగంటలూ గడుపుతున్నాడు''

''చేమంతీ! నువ్వంటున్నది...''

''నన్ను పూర్తిగా చెప్పనీ...నీ గదే అతని సామ్రాజ్యం..జీవితం..సర్వస్వం...లోపల అతనేం చేస్తుంటాడో ఎవరికీ తెలియదు..జమునాబాయ్‌కి మాత్రం నెలకి నాలుగువేల రూపాయలు అద్దె చెల్లిస్తున్నాడు. బంధువులందర్నీ వదులుకున్నాడు. వాళ్ళూ..ఇతన్నో పిచ్చివాడి కింద జమకట్టి వదిలేశారు''

విలాసిని ఉద్విగ్నంగా చేమంతి చేతులు పట్టుకుంది..''ఇప్పుడు ఇప్పుడు కూడా అతనా గదిలో ఉన్నాడా?'' ఆతృతగా అడిగింది.

''ఉన్నాడు''

''మరి..జమునాబాయ్ నాకిదంతా..''

''ఎందుకు చెబుతుంది? చెప్తే..నిన్ను చూసి అతనా గదిని ఖాళీ చేస్తాడు. నెలకు నాలుగువేల రూపాయల ఆదాయం పోతుంది''

''చేమంతీ..నేను నేను రాజును చూడాలి..''

విలాసిని గుండె ఇదీ అని చెప్పలేని భావంతో కంపిస్తోంది.

''నువ్వు చూడాలనే విలాసినీ..నేనిలా దారి కాచి నీకీ విషయం చెప్పింది. రాజును నువ్వు చూడకుంటే..ఆ పాపం నాకంటుతుందేమో అనిపించింది. తెలిసి తెలిసీ నీకు చెప్పకపోవడం ఆత్మద్రోహమనిపించింది''

విలాసిని వాయువేగంతో లోపలికెళ్ళింది. తను ఒకప్పుడు ఎందరో విటులను అలరించిన తన గది దగ్గరగా నిలబడి, మూసి ఉన్న తలుపుల వంక ఒక్క క్షణం చూసి వణికే చేత్తో తట్టబోయింది.

చప్పున పట్టుకుందా చేతిని జమునాబాయ్.

''వెళ్ళమంటే..ఏమిటే మళ్ళీ వచ్చావ్?''

''వెళతాను..ఒక్కసారి రాజుని పలకరించి..వెళ్ళిపోతాను..ఇకరాను''

''వీల్లేదు''

విలాసిని ఒక్క విసురుతో ఆమె చేతిని విదిలించి-

తలుపు మీద దబదబ శబ్దం చేసింది.

మెల్లగా తెరుచుకున్నాయవి..విలాసిని అదే అవకాశంగా చప్పున లోపలకు దూరి తలుపులు బిగించేసింది.

''నువ్వు..నువ్వు..'' అతను సంభ్రమంగా చూశాడామె వంక!

''నేను రాజూ, విలాసిన్ని..''

ఆమె వంక అతను పరీక్షగా చూడసాగాడు.

పసిమిఛాయతో..మిడిసిపడే దేహం..నల్లగా పొగకట్టెలా మసిబారిపోయి..రాజసం ఉట్టిపడే ఆ కళ్ళు..దైన్యంతో అలసటతో కిందికి వాలిపోయి మధులకలశాల్లా ఊరించే అధరాలు..వాడి వడలిపోయి

''విలాసినీ! ఏమిటలా అయిపోయావ్?''

ఆమె అతని మాటలకు సమాధానం చెప్పకుండా-

కళ్ళలోకి సూటిగా చూస్తూ అడిగింది ''నీకింతకన్నా మంచిచోటు దొరకలేదా ఉండటానికి?''

''ఇంతకన్నా మంచిచోటా? ఎక్కడుందది? నా విలాసిని ఉచ్ఛ్వాస నిశ్వాసలతో వూపిరి పోసుకున్న గది ఇది..స్వర్గమైనా నా దృష్టిలో దీనికన్నా తక్కువే..''

''అంత ప్రేమున్నవాడివి..నన్ను వెతుక్కుంటూ రాలేకపోయావా? జమునాబాయ్‌ని బెదిరిస్తే నా అడ్రస్ ఇచ్చేదేమో''

ఆమెనే కన్నార్పకుండా చూస్తూ చెప్పాడు.

''అన్వేషిస్తూ వచ్చి నిన్ను కలుసుకుంటే..నువ్వు దాన్ని కామం అంటావ్. నిరీక్షిస్తూ...ఈ చీకట్లో కూర్చుంటే ఎప్పటికైనా నా ప్రేమను గుర్తిస్తావ్..అందుకే విలాసినీ...నిన్ను కలుసుకునే ప్రయత్నం చెయ్యలేదు''

కళ్ళలోంచి జల జల కన్నీళ్ళు రాలిపోతుంటే అంది విలాసిని...''ఎప్పటికీ..నేను..రాకపోయుంటే...''

''బాధపడేవాణ్ని కాదు..ఎందుకంటే..ఈ ప్రేమ కేవలం..నీ గుర్తింపు కోసమే కాదు విలాసినీ..నా ఆత్మతృప్తి కోసం కూడా..నువ్వు వెళ్ళిపోయావని తెలిసిన క్షణాన..నా మనసు శూన్యమైపోయింది. ఆ శూన్యాన్ని నీ జ్ఞాపకాలతో నింపుకోవాలనే ఈ గదిలో..నా జీవితాన్ని గడుపుతున్నాను''

''పది సంవత్సరాలు''

''పది జన్మలైనా ఇలాగే ఉండగలను''

''రాజూ!'' గుండె పట్టేసినట్టయింది విలాసినికి.

''నేనిప్పుడు..ఎందుకూ పనికిరాను..జీవితం ఆవలి అంచున నిలబడి చావుకోసం ఎదురుచూస్తున్నా''

''నీకు తోడుగా నేనూ వస్తా''

''రాజూ!'' విలాసిని అమాంతం అతని గుండెలమీద వాలిపోయి భోరుమంది. కరువుతీరా కాసేపు ఏడ్చి... దుఃఖోద్వేగం తగ్గాక... అతని వంక తడిసిన రెప్పల్ని ఎత్తి చూసింది.

## పర్సనాలిటీ కోసం..

**జూనియర్ ఎన్టీఆర్ ఏ ముహూర్తాన సన్నబడ్డాడోగానీ లావుగా వున్నప్పటి కంటే సన్నబడ్డాకే అతనికి మైనస్ మార్కులు ఎక్కువయ్యాయి. లావుగా వున్నందుకు అందరూ గోలచేస్తుంటే సన్నబడితే ఇప్పుడిలా మరీ సన్నగా ఏం బాలేనని అంటున్నారని ఎన్టీఆర్ వర్రీ అవుతున్నాడు. ఇటీవల వచ్చిన 'కంత్రి'లో కూడా మరీ బక్కపల్చగా వుండి విలన్‌లతో ఫైటింగులప్పుడు, చాలెంజ్‌లప్పుడు అంతగా రాణించలేదనే చెప్పాలి. అందుకనే ఇక లాభంలేదనుకున్న ఎన్టీఆర్ త్వరలోనే కాస్తంత బరువు పెరిగే ప్రయత్నాలు మొదలుపెడుతున్నాట్ట. మరీ లావైపోకుండా ఇప్పుడున్న పర్సనాలిటీకి కొంచెం భారీతనాన్ని తీసుకొచ్చే రూటులో వున్నాడట. శుభం.**



''ఇదా రాజూ ప్రేమంటే...ఎంత గొప్పగా ఉంది...ఈ శరీరం పనికిరాకపోయినా నేన్నీకు కావాలి..చావులో కూడా నువ్వు నాకు తోడుంటావ్... ఇదంతా.. ఇదంతా.. ప్రేమేనా?''

రాజు అవునన్నట్టుగా తల ఊపాడు.

ఆమె అతన్ని అరచేతుల్లో అందుకుని కళ్ళకద్దుకుంది.

ఏ శారీరక సుఖాలూ ఇవ్వలేని రసానుభూతితో- ఆమె హృదయం తడిసి ముద్దయిపోతోంది.